


గురువారం గాంధీభవన్‌లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## బిసి బిల్లు ఆపుతున్న బిఆర్ఎస్, బిజెపిలపై పోరాటం చేయండి

### కేంద్రం నుంచి రావాల్సిన రూ.2,800 కోట్ల బకాయిలపై అఖిలపక్షాలు గళం విప్పాలి

### మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బిసి సంఘాల నాయకులు మా మీద పోరాటం కాదు,బిసి బిల్లు ఆపుతున్న బిఆర్ఎస్,బిజెపి నేతల మీద మీరు పోరాటం చేయాలని రాష్ట్రమంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖలు ఉద్బోధించారు. గాంధీభవన్‌లో గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మూడు విడతలుగా సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నాయనీ,బిసి లకు 42 శాతం రిజర్వేషన్ల కు కాంగ్రెస్ పార్టీ నాయకులం కట్టుబడి ఉన్నామని తెలిపారు.బలహీన వర్గాల మీద కొన్ని రాజకీయ పార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నాయన ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.బిసి రిజర్వేషన్ల విషయం లో చట్ట బద్ధంగా న్యాయ పరంగా మేము చేయాల్సిన అన్ని పనులు చేశామని ఆయన వివరించారు.కోర్టు లలో వాదనలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీలు పాల్గొనలేదని ఆరోపించారు. కేంద్రం నుండి 2800కోట్ల రూపాయలు రాష్ట్రానికి రావాలి వాటిపై పోరాటం చేయడానికి రాష్ట్రంలో ఉన్న పార్టీలు ఎందుకు ముందుకు రావడం లేదని ఇప్పటికైనా అఖిల పక్షం గళం విప్పాలని ఆయన కోరారు.రెండు ఏండ్ల నుండి సర్పంచ్ ఎన్నికల జరగక కేంద్రం నుండి నిధులు రాలేదు దానితో అభివృద్ధి ఆగుతుందనీ మేము ఎన్నికలకు వెళ్ళాల్సి వచ్చిందని పొన్నం ఎన్నిక నిర్వహణకు సాకు చూపారు. బిజెపి బిసి సిఎం అని ప్రకటించింది కానీ ప్రెసిడెంట్ మాత్రం అగ్రకులం నాయకులను నిమించిందని ఎద్దేవా చేశారు.బిజెఎల్పి నాయకుడు కూడా అగ్రకులమే అని ఆయన అన్నారు.42 శాతం రిజర్వేషన్లు అమలుచేయడానికి ఉన్న మార్గాలు చెప్పండి మా ప్రభుత్వాన్ని మేము ఒప్పిస్తామని సలహా పొన్నం కోరారు.బిజెపి ఇడబ్ల్యు ఎస్ రిజర్వేషన్లకు లోక్ సభలో ప్రవేశ పెట్టింది కానీ బిసి బిల్లు ఎందుకు అడ్డుకుంటుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర బిజెపి నాయకులు సమాధానం చెప్పాలని కోరారు.కాంగ్రెస్ సామాజిక వర్గాల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని అభివర్ణించుకున్నారు. రాజ్యాంగం ప్రకారం మా ప్రభు త్వం, పార్టీ నడుస్తోందని స్వోత్కర్షలు చెప్పుకొన్నారు.కావాలని కొంత మంది బిసి లకు తక్కువ సీట్లు వచ్చాయని తప్పుడు లెక్కలు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మీ కేంద్ర ప్రభుత్వం దగ్గర బిల్లు ఉంది మీ దగ్గర బిల్లు ను పాస్ చేయించు అని బండి సంజయ్‌ని పొన్నం డిమాండ్ చేశారు. బిసి బిల్లు పాస్ చేస్తే 100 శాతం హిందువులకు న్యాయం జరుగుతుందని ఆయనకు సూచిం చారు. ఇక తెలంగాణ జాగృతి కవిత బిసి బిల్లుపై మమ్మల్ని తిట్టడం ఆపాలని మేము బిసి బిల్లు ప్రవేశపెడితే నువ్వు సంబరాలు చేసుకుని ఇప్పుడు విమర్శలు చేయడం తగదని ఆయన అన్నారు.

## రాకంచెర్లలో స్వల్ప భూకంపం

**పూడూరు, నవంబరు 27, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో గురువారం భూమి స్వల్పంగా కంపించింది.మధ్యాహ్నం 1.15గంటల ప్రాంతంలో ఒక్కసారిగా రెండు సెకండ్లపాటు భూమి ధ్వనితోపాటు కదలండంతో గ్రామానికి చెందిన ప్రజలు భయభ్రాంతులకు గురై ఇండ్లనుండి బయటకి పరుగులు తీశారు. ఆ కదలికకు ఏమితోచక భయాందోళనలతో ఇళ్ల నుండి బయటికి పరుగులు తీసినట్లు గ్రామస్తులు బీక్యానాయక్, అనీల్, జంగయ్య తదితరులు వివరించారు.



అమరవీరుల స్తూపం వద్ద జరిగిన నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న వి.శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో రామకృష్ణ, గుజ్జ కృష్ణ తదితరులు

## జిఓ 46ను రద్దు చేసి, 42 శాతం రిజర్వేషన్‌లతో ఎన్నికలు నిర్వహించాలి

### మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జిఒ నెంబరు 46ను తక్షణమే రద్దుచేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని వర్గాల ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అనేక మంది బిసిలు నల్ల రిబ్బన్లు ధరించి గురువారం గన్‌పార్కులోని అమర వీరుల స్థూపం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వి.శ్రీనివాస్‌గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అని విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారని, ఇక్కడి ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్‌లు తగ్గించి తీరని అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. మరోపక్క విద్యార్థులకు 1,200 కోట్ల ఫీజుల బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని విమర్శించారు. తక్షణమే జిఒ నెంబరు 46ను రద్దు చేసి, బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రదర్శనలో బిసి జాక్ మీడియా కో–ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'కుక్కకాటు మందులు అందుబాటులోనే ఉన్నాయి'

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** కుక్కకాటు మందులు లేవని వస్తున్న వార్తలు వాస్తవం కాదని రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో మందులు అందు బాటులో ఉన్నాయని టిజిఎంఎస్ఐడిసి జనరల్ మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆసుపత్రుల్లో మందులు కొరత ఉందని వస్తున్న వదంతులను ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్నిప్రభుత్వ ఆసు పత్రుల్లో కుక్కకాటు మందులతోపాటు, అన్నిరకాల మందులకు కొరత లేదని పేర్కొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఫాసిజాన్ని వ్యతిరేకిస్తూ 6న సదస్సు

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఫాసిజాన్ని ప్రతిఘటించేందుకు డిసెంబరు 6న ఎల్‌బి నగర్‌లో అఖిల భారత ఫాసిస్టు వ్యతిరేక సదస్సును నిర్వహిస్తున్నామని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ కమల్ అథర్, సిపిఐ (ఎంఎల్) రెడ్‌స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.మానసయ్య తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సదస్సును సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల్ ప్రారంభిస్తారని, అలాగే రెడ్‌స్టార్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ మార్క్సిస్ట్ ఆర్థిక వేత్త పి.జే. జేమ్స్ కీల కోపన్యాసం చేస్తారని, కర్ణాటక శాసన మండలి సభ్యుడు బి.కె.హరి ప్రసాద్ తదితరులు ప్రసంగిస్తారని వివరించారు. ఈ సదస్సుకు 14 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని వారు చెప్పారు.

# బిసిల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదు..

### స్థానిక సంస్థల్లో బిసిల గొంతు కోసిందే బిఆర్ఎస్

### కెటిఆర్‌కు బిసిలపై మాట్లాడే నైతికత లేదు

### పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బిసిల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బిఆర్ఎస్ పార్టీ అని పంచాయతీరాజ్,మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ బిసి గురించి కెటిఆర్‌కు మాట్లాడే నైతిక హక్కులేదని ఖరాఖండిగా తెలిపారు. 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, కానీ 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వంబిసిల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బిసిల గొంతు కోసింది బిఆర్ఎస్ అంటూ విమర్శించారు. అబద్దాలకు అంబాసిడర్‌గా మారి కెటిఆర్ తప్పుడు ప్రచారం చేస్తే వెనుకబడిన తరగతి ప్రజలు విశ్వసించరని ధీమా వ్యక్తంచేశారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్ సి, ఎస్‌టి, బిసిల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజ ర్వేషన్లు పెరిగి నట్లుగా, మరి కొన్ని మండ లాల్లో తగ్గిన ట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. సుప్రీం తీర్పును అపహాస్యం చేసినట్లుగా కెటిఆర్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కుల గణన చేపట్టి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల గణనలో కెసిఆర్ కుటుంబం పాల్గొనలేదని బిసి రిజర్వేషన్లపై సన్నాయి నొక్కులు నొక్కుతోందని విమర్శించారు. బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. అందుకోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశామని.. జంతర్ మంతర్‌లో స్వయంగా సిఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బిసి రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బిజెపికి "బి"టీంగా బిఆర్ఎస్ రాజకీయ క్రీడ ఆడుతోందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తోందన్నారు. బిసిలకు 42 శాతం సీట్లు బిఆర్ఎస్ ఇస్తుందా లేదా చెప్పాలని మంత్రి సీతక్క ప్రశ్నించారు.

## రాజ్యాంగ సవరణతోనే బిసిలకు 42శాతం రిజర్వేషన్లు

### హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ సవరణతోనే సిద్ధిస్తాయని, ఇందుకోసం ద్విముఖ వ్యూహంతో ఇటు క్షేత్ర స్థాయిలో అటు ఢిల్లీ కేంద్రంగా బీసీ సమాజం ఉద్యమించాలని ప్రజా ఐక్య కూటమి నినదించింది. ఈ మేరకు గురువారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు ఎదురవుతున్న సవాళ్లుపరిష్కారాలు, తదుపరి కార్యాచరణ అన్న అంశంపై అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాఐక్యకూటమి జెండా, ఎజెండాను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. ఈసందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలతోనే నేడు దేశవ్యాప్త కులగణన సాధ్యమైందని తెలిపారు. రాజ్యాంగ సవరణకు ప్రధాని సహకరించాలని 1931 తర్వాత స్వతంత్ర భారతంలో కులగరణ చేస్తున్న ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ప్రయత్నం వల్లనే తెలంగాణలో కుల గణన, బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధ్యమైందన్నారు. అందరినీ కలుపుకుని గ్రామ స్థాయి నుండి బలమైన ఉద్యమాలు నిర్మిస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని దత్తాత్రేయ పేర్కొన్నారు. కూటమి చైర్మన్ దాసు సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయం ద్వారానే 42 శాతం బీసీ రిజర్వే షన్లు సాధ్యమవు తాయని పరస్పర ఆరోపణలు మాని ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ల అమ లుకు ప్రజా ఐక్యకూటమి ద్విముఖ వ్యూహం తోనే ముందుకు సాగుతుందని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసుకుని ఢిల్లీ కేంద్రంగా ఉద్యమిస్తామన్నారు. స్పష్టమైన ఆలోచన, సరైన విధానం, చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా ఐక్య కూటమి బీసీ రిజర్వేషన్ల పెంపును సాధిస్తుందని దాసు సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు గంధమల్ల ఆనంద్‌గౌడ్, ఫార్మర్స్ రైట్స్ సంస్థ అధ్యక్షులు వడ్డేపల్లి రామకృష్ణ, మాజీ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ దొంత ఆనందం, బహుజన సేన అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్, కళ్యాణ్ నేత, గంజి ఈశ్వర్ లింగంతదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ దత్తాత్రేయ, దాసు సురేష్, ఆనంద్‌గౌడ్ తదితరులు

## ప్రైవేటు డీలర్లు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలు విధిగా విక్రయించాలి: అన్వేష్‌రెడ్డి

**హైదరబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రైతుల కోసం ఏర్పాటు చేసిన సంస్థ అనీ సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రైవేటు డీలర్లపై కూడా వుందనీ, రాష్ట్రంలో ప్రతి ప్రైవేట్ డీలర్ 25 క్వింటాళ్ల తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ వరి విత్తనాలు అమ్మాలని విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లో గల తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యాలయం లో విత్తన డీలర్ల తో సమావేశం నిర్వహించినారు.20 జిల్లాల నుండి హాజరైన జిల్లా ప్రయివేట్ విత్తన డీలర్ల ప్రతినిధులు హాజరైనారు. ప్రభుత్వం ప్రైవేట్ డీలర్లకు లైసెన్స్ ఇచ్చి, అన్ని రకాల సహకారాలు అందిస్తున్నదనిఆయన వివరించారు. ప్రయివేట్ కంపెనీల ఆకర్షణీయమైన ప్రకటనలతో మోసపూరిత మాటలతో మార్కెట్లో తమ విధానాలను విత్తనాలు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. ప్రైవేటుతోపాటు ప్రభుత్వం విత్తనాలు విక్రయించాలని కోరారు.ప్రభుత్వం అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటుందని ఆయన వివరించారు, పంటల కొనుగోలు చేస్తోందని, ధాన్యానికి ఎన్నడు లేని విధముగా 500 బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. ధాన్యం గతం లో లాగా కాకుండా తరుగు లేకుండ కొనుగోలు చేస్తుందనితెలిపారు. పండించిన ప్రతి పంట కొంగలు చేస్తుందని అన్నారు. ఇన్ని రకాలుగా ప్రభుత్వం రైతులను ఆదుకుంటే విత్తనాలలో మాత్రం ప్రయివేట్ కంపెనీల అజమాయిషి పెరిగి రైతులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన చెందారు. రైతులకు నష్టం జరగకుండా మంచి విత్తనాలను రైతులకు అందించాల్సిన బాధ్యత ప్రయివేట్ డీలర్ల మీద వుందని,సంస్థ కు రైతులకు మధ్య ప్రైవేట్ డీలర్లు వారధిగా ఉండాలని ఆయన కోరారు.

# ప్రతీకవి కోరుకునేది సమాజశ్రేయస్సే



గేయసంపుటిని ఆవిష్కరిస్తున్న సాంబశివరావు, వెంకటరెడ్డి, కెవిఎల్., ప్రతాపరెడ్డి, వీరాస్వామి, కమలారెడ్డి, చంద్రమోహన్ తదితరులు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 27, ప్రభాతవార్త :** ప్రతీకవి కోరుకునేది సమాజ శ్రేయస్సేనని, సమా జానికి మేలు చేయాలనే తపన ఆయన్లో ఇమిడి ఉంటుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. కవులకు కళాకారులకు సామాజిక బాధ్యత ఎక్కువగా ఉంటుందని, స్వార్థం లేనివారే సాహి త్య సృష్టి చేయ గలరని కూనంనేని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ప్రభు త్వ భాషా సాంస్కృ తిక శాఖ సౌజన్యంతో తెలంగాణ అభ్యుదయ రచయి తల సంఘం ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో అరసం కార్యనిర్వాహక కార్య దర్శి కె.వి.ఎల్ సభాధ్యక్షతన పుస్తకావిష్కరణ సభలో సాంబశివ రావు పాల్గొని ముఖ్య అతిథి చాడ వెంకటరెడ్డి, విశిష్ట అతిథులు డా. ఏటుకూరి ప్రసాద్, కందిమల్ల ప్రతాపరెడ్డి, సుద్దాల అశోక్‌తేజ, డా. ఎస్.సూర్యప్రకాష్, డా. రాపోలు సుదర్శన్ తదితరులతో కలిసి గడ్డమీట చంద్ర మోహన్‌గౌడ్ రచించిన జన చంద్రోదయం (జనం కోసం కలం) గేయసంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. చంద్రమోహన్ రాసిన పాటలు కత్తిలా పదునుగా ఉంటాయన్నారు. చాడ వెంకటరెడ్డి సాహిత్యం సమాజిక హితం కోసమేనన్నారు. పాట చైతన్యం కలిగించే విధంగా ఉంటే ఆలోచన రేకెత్తిస్తుందని అన్నారు. కవి ప్రతాపరెడ్డి కలం కత్తిలా సామాజిక అసమానత, రుగ్మతలపై పాటలు రాసారన్నారు. కవి సూర్య ప్రకాష్ పుస్తక సమీక్ష కావించగా సోమశిల తిరుప్పాల్ పుస్తకాన్ని అందంగా ప్రచురించడానికి తోడ్పడ్డారని అభినందించారు. రచయిత చంద్ర మోహన్‌గౌడ్, అన్న పూర్ణాదేవి దంపతులు, కుమారుడు వినీత్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వీరస్వా మి, డి.కమలారెడ్డి, ప్రముఖకవి నాళేశ్వరం శంకరం, నారాయణరెడ్డిలు రచయితతో తమ అనుబంధాలు, అభిప్రాయాలు పంచుకున్నారు. క్రాంతి కళా బృందం వెంకటాచారి తన బృందంతో గ్రంథంలోని పలు పాటలుపాడి ఆహుతులను అలరించారు.

# కాంగ్రెస్ నేత ఓవరాక్షన్.. ఎమ్మెల్యే జిఎంఆర్ జోక్యం

### జడ్చర్ల పోలీస్‌స్టేషన్ కేంద్రంగా రచ్చ.. రచ్చ

### జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశం

**జడ్చర్ల, నవంబరు 27, ప్రభాతవార్త :** ఓ కాంగ్రెస్ నేత చేసిన ఓవర్ యాక్షన్ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. జడ్చర్ల పోలీస్ స్టేషన్ వేదికగా కాంగ్రెస్ నేతల దౌర్జన్యం కలకలం రేపింది. భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఓ యాక్సిడెంట్ కేసు విషయంలో మాట్లాడేందుకు పోలీస్ స్టేషన్ చేరుకున్నారు. రాజీ కుదరకపోవడంతో ఆగ్రహంతో పోలీసుల పైనే దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి యత్నించాడు. యాక్సిడెంట్ కేసు చర్చల మధ్య శ్రీనివాస్ రెడ్డి విధుల్లో ఉన్న కానిస్టేబుల్ భీమయ్యను గల్లా పట్టి దురుసుగా ప్రవర్తించడంతో పాటు మరో కానిస్టేబుల్ లక్ష్మప్పను పక్కకు తోసేసాడు. పోలీస్ స్టేషన్‌లోనే ఉన్న ఎస్సై జయప్రసాద్ వారించ డానికి ప్రయత్నించగా అతనిపై దౌర్జన్యంగా మాట్లాడి, బెదిరింపులకు పాల్పడ్డారు. నువ్వెంత నీ జాబ్ ఎంత అంటూ, ఇక్కడి నుంచి ట్రాన్స్ ఫర్ చేస్త.. అని ఎస్సైపై దాడి చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నిం చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఎస్సై స్వయంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిని లాకప్‌లో పెట్టారు. సమాచారం తెలుసుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి హుటాహుటిన జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఘటనపై వివరాలు ఆరా తీశారు. ఘటనలో ఎవరి తప్పు ఉన్నా విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, ఫ్రెండ్లీ పోలిసింగ్ ఉండాలని, పోలీసులు ప్రజల కోసం ఉన్నారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదన్నారు. జడ్చర్ల పోలీస్ స్టేషనుకు చేరుకున్న డిఎస్పి వెంకటేశ్వర్లు ఘటనపై పూర్తి వివరాలు ఆరా తీశారు. ఈ నెల 16న బురెడ్డిపల్లి వద్ద జరిగిన ప్రమాద ఘటనకు సంబంధించి ఆ కేసులో రాజీ ప్రయత్నంలో మాటల తగవు గొడవకు దారి తీసిందన్నారు. పోలీసులపై దాడి యత్నం స్పష్టంగా కనిపిస్తున్నట్లు సీసీ ఫుటేజ్, సాక్షులు చెబుతున్నారని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జడ్చర్లలో జరిగిన ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఎవరికైనా బాధ కష్టం వస్తే పోలీసులకు చెప్పుకుంటారని అలాంటిది పోలీసులపైనే దాడి జరిగితే ఎవరికి చెప్పుకోవాలని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.

**సిసి ఫుటేజీ బయట పెట్టండి**

కేసిరెడ్డి శ్రీనివాసరెడ్డి బురెడ్డిపల్లి వద్ద జరిగిన యాక్సిడెంట్‌కు సంబంధించి కారు పెద్ద మొత్తంలో డ్యామేజీ అయింది. ఆ కేసుకు సంబం ధించి బాధితులు 10 రోజులుగా స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నేను కూడా మూడు నాలుగు సార్లు స్టేషన్‌కు వచ్చి కేసు వివరాలు ఆరా తీశాను. గురువారం స్టేషన్‌లో నేను ఎస్ఐని ఒక్క మాట కూడా అనలేదు. తానే నన్ను ఇష్టమున్న బూతులు తిట్టాడు గల్ల పట్టుకున్నారు. స్టేషన్లో జరిగిన మొత్తం తతంగానికి సంబంధించి ఫుల్ ఫుటేజ్‌ని విడుదల చేయండి నేను తప్పు చేయలేదు.

## కలెక్టరేట్ వద్ద రైతు ఆత్మాహత్యాయత్నం

### రెండేళ్ల నుంచి పరిష్కారం కాని భూసమస్య

**వికారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఓ యువ రైతు ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. భూ సమస్యను పరిష్కరించడం లేదని యువ రైతు గగ్గోలు పెట్టాడు. వివరాల్లోకి వెళ్ళితే..కొడంగల్ నియోజకవర్గం చిట్లపల్లి గ్రామానికి చెందిన యువ రైతు శ్రీనివాస్ భూ సమస్య పరిష్కారం కోసం గత రెండు సంవత్సరాలుగా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీంతో గురువారం కలెక్టర్ కార్యాలయం ప్రవేశ ద్వారం మెయిన్ గేట్ దగ్గర తాడుతో ఉరి వేసుకుంటానని ఆత్మహత్య ప్రయత్నం చేశాడు. విషయం గమనించిన కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు వెంటనే శ్రీనివాస్‌ను వెంటనే అడ్డుకొని కాపాడారు. తదనంతరం అతడిని శాంతపరిచే ప్రయత్నం చేశారు. ఏళ్లు గడుస్తున్న అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తన భూ సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కాకపోవడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఉన్నా కూడా తమకు న్యాయం జరగడం లేదని రైతు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.



తాడుతో ఉరి వేసుకునేందుకు యత్నిస్తున్న శ్రీనివాస్‌ను కాపాడిన పోలీసులు



నిరసన ప్రదర్శనలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలు జరపాలి

### రాష్ట్ర బిసి జాక్ ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 27, ప్రభాతవార్త:** బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది బిసిలు గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. తెలంగాణ బిసి జాక్ కమిటీ ఆధ్వర్యంలో బిసిలు బషీర్‌బాగ్‌లోని నిజాం కళాశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జాక్ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని కా ంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసి, కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ చేసిందని, ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా ప్రకటించారని చెప్పారు. ఎన్నికల తరువాత అసెంబ్లీలో రెండుసార్లు చట్టం చేసి, మంత్రి వర్గంలో కూడా అమోదం తెలిపి చివరకు జిఒ నెంబరు 9ని జారీ చేసిందని తెలిపారు. బిహార్‌లో ఎన్నికల తరువాత 42 శాతం రిజర్వేషన్‌లను 22 శాతంకు తగ్గిస్తూ మరో జివొ 46ను ప్రభుత్వం జారీ చేసిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, గ్రామ పంచాయితీ ఎన్నికలను వాయిదా వేయాలని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధాన మంత్రిని ఒప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

## రిజర్వేషన్‌లు కేటాయించకుండా ప్రభుత్వం ఊచకోత : జాజుల

### రిజర్వేషన్‌లు సాధించేదాక బిసిలతో పోరాటంలో భాగస్వామ్యం: మంద కృష్ణమాదిగ

**హైదరాబాద్ (సైఫాబాద్), నవంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం బిసిలను ఊచకోత కోసిందని రాష్ట్ర బిసి జాక్ కమిటీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ ధ్వజ మెత్తారు. 42 శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని, పార్టీపరంగా ఇస్తామని ప్రకటించడం దారుణమని ఆయన విమర్శించారు. గురువారం జెఎసి కార్యాలయంలో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాజుల మాట్లాడుతూ ఈ నెల 17న పార్టీపరంగా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి పది రోజులు గడిచిందని, కాని నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను నిలుపుదల చేసి చట్టబద్ధంగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం ఈ నెల 30న ధర్నాచౌక్‌లో వేలాది మంది బిసిలతో రాజకీయ యుద్ధభేరి సభను నిర్వహిసున్నామని, డిసెంబరు 8,9 తేదీల్లో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని జాజుల హెచ్చరించారు. మంద కృష్ణమాదిగ వర్గీకరణను ఎలా సాధించారో ఆదే స్ఫూరితో బిసిలకు 42 శాతం రిజ్వేషన్ సాధిస్తామని స్పష్టం చేశారు. మంద కృష్ణమాదిగ మాట్లా డుతూ బిసిల ఓట్లుతో గద్దెను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు బిసిలను దగా చేస్తున్నదని ఆరోపించారు. బిసిలకు 42 శాతం రిజరేషన్‌లు అమలు జరిగేంతవరకు బిసిలు చేసే పోరాటంలో ఎంఆర్‌పిఎస్ భాగస్వా మ్యం అవుతుందన్నారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు గుజ్జ కృష్ణ, కులకచర్ల శ్రీనివాస్, శ్యాం, విక్రమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో మంద కృష్ణమాదిగ తదితరులు

